శాకాంబరీ దేవిగా అమ్మవారు

ఆల్విన్‌కాలనీ డివిజన్ ఫేజ్-2 శ్రీ బ్రమరాంభ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆషాఢ మాస ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా శుక్రవారం అమ్మవారిని పలు రకాల ఆకు కూరలు, కూరగాయలతో శాకాంబరీదేవిగా అలంకరించారు. ఆలయ కమిటీ ధర్మకర్త శ్యామల భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు అఖిలేశ్వర శర్మ వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. *– మియాపూర్, జూలై 19*

కనకదుర్గాదేవికి పూజలు

ఆషాడమాసాన్ని పురస్కరించుకొని ఫతేనగర్ జవహర్‌నగర్‌కాలనీలోని కనకదుర్గ ఆలయంలో అమ్మవారికి పూజలు జరిగాయి. శుక్రవారం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని జవహర్‌నగర్‌కాలనీలోని కనకదుర్గాదేవి ఆలయం, కాళికాదేవి ఆలయం, శీతలాదేవి ఆలయంలో ఆలయ పూజారి దోర్భలకాశీనాథ్ శర్మ నేతృత్వంలో ఘనంగా పూజలు నిర్వహించారు. అమ్మవారికి పసుపు కుంకుమ, కుంకుమార్చన తదితర పూజలు చేశారు.

బోనాలకు ఆహ్వానం

దుండిగల్,జూలై19:కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు శుక్రవారం శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు గురుపౌర్ణమి, బోనాల వేడుకలకు విచ్చేయాలని ఆహ్వానించారు.

ఏర్పాట్లు పరిశీలన

దుండిగల్, జూలై 19:బోనాల జాతరను వైభవంగా జరుపుకుందామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ అన్నారు. మున్సిపాలిటీ పరిధి, శంభీపూర్‌లోని అమ్మవార్ల ఆలయం వద్ద ఆదివారం బోనాల పండుగ జరుగనున్న నేపథ్యంలో కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ శుక్రవారం భక్తుల కోసం చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. గ్రామ పెద్దలు,నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాల దొంగ అరెస్టు

ఐదు రాయల్ ఎన్‌ఫీల్డ్ ద్విచక్రవానాలు స్వాధీనం

నిందితుడు సయ్యద్ సాహిల్

అల్లాపూర్, జూలై 19: జల్సాలకు అలవాటు పడి ఖరీదైన రాయల్ ఎన్‌ఫీల్డ్ ద్విచక్ర వాహనాలు దొంగలిస్తున్న దొంగను అల్లాపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గోల్కొండ్ ఖజీగల్లీకి చెందిన సయ్యద్ సాహిల్(23)జూబ్లీహిల్స్, మధురానగర్, బంజారాహిల్స్, జగద్గిరిగుట్ట, అల్లాపూర్, బోరబండ ప్రాంతాల్లో రాత్రిపూట సంచరిస్తూ ఇండ్ల ముందు పార్కు చేసి ఉన్న ఖరీదైన రాయల్‌ఎన్‌ఫీల్డ్ ద్విచక్ర వాహనాలను, సెల్‌ఫోన్లు అపహరిస్తుంటాడు. అలా దొంగలించిన మోటర్‌సైకిళ్లను అదును చూసి మంచి ధరకు విక్రయించి జల్సాగా తిరుగూ ఈజీ మనికి అలవాటుపడ్డాడు. ఇటీవల ఇదే తరహాలో అల్లాపూర్ రాయల్‌ఎన్‌ఫీల్డ్ బైక్ నంబర్ టీఎస్07ఎఫ్ ఎ34 97 చోరీకి గురైందని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిందితుడి వద్ద నుంచి ఐదు రాయల్ ఎన్‌ఫీల్డ్ వాహనాలు, ఒక వివోవివో వీ17 సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి నిందితున్ని రిమాండ్ కు తరలించారు.

చెరువుల్లోకి మురుగు నీరు రానివ్వొద్దు

జడ్సీ ఉపేందర్‌రెడ్డి

పటేల్ చెరువు పరిసరాలను పరిశీలిస్తున్న జడ్సీ ఉపేందర్‌రెడ్డి. చిత్రంలో డీసీ వంశీకృష్ణ ఇతర అధికారులు

మియాపూర్, జూలై 19: చెరువులు, కుంటలు శుద్ధ జలాలతో నిండాలే తప్ప మురుగునీటితో కాదని శేరిలింగంపల్లి జడ్సీ ఉపేందర్‌రెడ్డి అన్నారు. డ్రైనేజీలకు చెందిన మురుగునీరు చెరువుల్లోకి వెళ్లకుండా పటిష్టమైన నియంత్రణ చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని చందానగర్, శేరిలింగంపల్లి సర్కిళలో మల్కంచెరువు, పటేల్ చెరువు, మియాపూర్ చెరువు, గంగారం పెద్ద చెరువు, ఖాయిదమ్మ కుంటలను అధికారులతో కలిసి జడ్సీ శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఖాజాగూడ, గచ్చిబౌలి, లింగంపల్లి ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పనులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జడ్సీ మాట్లాడుతూ.. మురుగు నీరు చెరువుల్లోకి చేరకుండా డైవర్షన్ చానళ్ల ద్వారా డ్రైనేజీల్లోకి మళ్లించాలని, అందుకు సంబంధించిన సమగ్ర నిర్మాణాలను చేపట్టాలని ఆదేశించారు. పరిశుభ్రమైన నీరు చెరువుల్లోకి చేరేలా తూములు, చానళ్లను నిర్మించాలన్నారు. చెరువుల్లో పేరుకుంటున్న గుర్రపుడెక్కను తొలగించాలని, దోమల వ్యాప్తి నివారణకు చర్యలు చేపట్టాలని జడ్సీ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. చెరువు పరిసరాల నివాసితులను భాగస్వాములను చేస్తూ దోమల నివారణ బాల్స్‌ను వారితో వేయించాలన్నారు. పరివాహక ప్రజలు వ్యర్థాలు చెరువులలో వెయ్యవద్దని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే దోమల వ్యాప్తి జరగదన్నారు. విలువైన చెరువు స్థలాలు కబ్జాకు గురికాకుండా నోడల్ అధికారులు అనునిత్యం పర్యవేక్షణ చేపట్టాలని జడ్సీ ఆదేశించారు. పారిశుధ్య పనుల్లో మరింత పురోగతి నెలకొనాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించాలని జడ్సీ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన వెంట ఏసీ లేక్స్ శివకుమార్ నాయుడు, డీసీలు వంశీకృష్ణ, రజనీకాంత్‌రెడ్డి, ఇంజినీరింగ్, పారిశుధ్య విభాగం, ఇరిగేషన్ అధికారులు ఉన్నారు.

ముంపు ముప్పుకు శాశ్వత పరిష్కారం

నాలా నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్, ఎస్ఈ చిన్నారెడ్డి, ఇతర అధికారులు

మియాపూర్, జూలై 19: వరద నీటితో ఇండ్లు సెల్లార్‌లు ముంపునకు గురయ్యే సమస్యకు భూగర్భ పైప్‌లైన్ వ్యవస్థ ద్వారా శాశ్వత పరిష్కారం చూపనున్నట్లు ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ పేర్కొన్నారు. వీలైనంత త్వరగా పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మ చెరువు సర్‌ప్లస్ నాలా వరకు రూ. 2 కోట్లతో నిర్మిస్తున్న భూగర్భ పైప్‌లైన్ నిర్మాణ పనులను ఎస్ఈ చిన్నారెడ్డి, ఈఈ గోవర్ధన్ గౌడ్, డీఈ రమేశ్, ఏఈ శ్రావణిలతో కలిసి కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నిర్మాణం ద్వారా వరద నీరు నేరుగా ఎల్లమ్మ చెరువు సర్‌ప్లస్ నాలాల్లో కలుస్తాయని, తద్వారా ముంపు సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. నాణ్యతతో సకాలంలో పనులను ముగించి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పాల్గొన్నారు. దోమల నివారణకై ఎంటమాలజీ ఆధ్వర్యంలో పీజేఆర్ నగర్‌లో శుక్రవారం నిర్వహించిన అవగాహన ర్యాలీలో కార్పొరేటర్ వెంకటేశ్ పాల్గొన్నారు. పరిసరాల పరిశుభ్రత లోపిస్తే దోమల వ్యాప్తి చెంది అనారోగ్యాల బారిన పడాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి ప్రొఫెసర్లపై చర్యలు తీసుకోవాలి

జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో అవినీతి ప్రొఫెసర్లపై పలు ఫిర్యాదులు చేసినా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్(ఎంఎస్ఎఫ్)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మారపు శ్రీకాంత్, వర్సిటీ అధ్యక్షుడు బల్గర్ సందీప్, విద్యార్థి జేఏసీ చైర్మన్ బొట్ల భిక్షపతిలు వర్సిటీ అధికారులను ప్రశ్నించారు. శుక్రవారం వర్సిటీలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. జేఎన్‌టీయూహెచ్ విద్యార్థులకు ప్రభుత్వం నిధులను కేటాయిస్తే వాటిని వర్సిటీ రెక్టార్ విజయ్‌కుమార్ రెడ్డి పక్కదారి పట్టించారని, వర్సిటీలోకి ఆయన రాగానే... అనంతపురం, కాకినాడలకు చెందిన అప్పటి పాలనాధికారులతో కుమ్మకై తెలంగాణలో ప్రొఫెసర్‌లను కాదని.. అప్పటి వీసీని పక్కదారి పట్టించి.. ప్రొఫెసర్ జ్యోతుల సురేశ్‌కుమార్‌కు ఏసీఈ బాధ్యతలు ఇచ్చారన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు ఉన్నారు. *– కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 19*

ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జోనల్ ఎంటమాలజిస్ట్ సంధ్య

దోమల నివారణపై ఓల్డ్‌బోయిన్‌పల్లిలో అవగాహన కల్పిస్తున్న ఎంటమాలజీ సిబ్బంది

బాలానగర్, జూలై 19:ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తూ జోనల్ ఎంటమాలజిస్ట్ సంధ్య అన్నారు. శుక్రవారం ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో ఎంటమాలజీ సూపర్‌వైజర్ స్వామి, సీవో మహిపాల్‌రెడ్డిల నేతృత్వంలో దోమల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్లెక్సీలతో పర్యటిస్తూ దోమకాటు వలన కలిగే ఇబ్బందులు-దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించారు. మాస్టర్‌మైండ్ పాఠశాలలో విద్యార్థులకు దోమల నివారణపై అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలలో మురుగునీరు నిల్వ ఉండకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఆర్పీలు దుర్గ, లక్ష్మి, రాజకుమారి, అరుణ, గుణ సుందరి, సునీత, ఏఎన్ఎం పద్మ, ఆశ వర్కర్లు విజయ లక్ష్మి, కవిత, జ్యోతి, శ్వేత, దేవేంద్రమ్మ, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌బీఎఫ్‌సీ నూతన 25వ శాఖ ప్రారంభం



కార్యక్రమానికి హాజరైన కోవె జాతీయ అధ్యక్షురాలు ఆలూరి లలిత తదితరులు

మాదాపూర్, జూలై 19: మాదాపూర్‌లోని ఫిన్వెస్కో క్యాపిటల్ ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ (ఎన్‌బీఎఫ్‌సీ) నూతన తెలంగాణ రీజనల్ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా కోవె జాతీయ అధ్యక్షురాలు ఆలూరి లలిత ఇండియన్ పారా బ్యాడ్మింటన్ ప్లేయర్ మానసి జోషి, ఫిన్వెస్కో హోల్డింగ్స్ మేనేజింగ్ డైరెక్టర్ జక్కంపూడి రవీంద్ర, ఫిన్వెస్కో క్యాపిటల్ ఇండియా జై.లి డైరెక్టర్లు రాకేశ్,వీవీ రమణరావు, టి.వెంకటరంగయ్యలతోపాటు పలువురితో హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో లోన్స్ హెడ్ స్కై లాబ్, ఐటీ హెడ్ చంద్రశేఖర్, చార్టెడ్ అకౌంట్ టీమ్ అల్ డిపార్ట్‌మెంట్ హెడ్, ఏరియా హెడ్ బ్రాంచ్ మేనేజర్స్, ఫిన్వెస్కో సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లలు ఆకర్షించేలా అంగన్‌వాడీ కేంద్రాలు

చిన్నారిచే అక్షరాభ్యాసం చేయిస్తున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

దుండిగల్, జూలై 19: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, 19వ డివిజన్, బాచుపల్లిలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం నిర్వహించిన 'అమ్మమాట - అంగన్వాడీ బాట' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమానికి మేయర్ కోలన్ నీలాగోపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రెండున్నరేండ్ల వయస్సు నుంచి ఐదేండ్ల పిల్లల వరకు ఆకర్షితులయ్యేలా అంగన్వాడీ కేంద్రాలను ప్రభుత్వం తీర్చిదిద్దుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీశ్, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్‌రెడ్డి, ఐసీడీఎస్ ఆఫీసర్, సీడీపీవో డా.శారద, సూపర్‌వైజర్ రేణుక, అంగన్వాడీ టీచర్లు, వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

యానిమల్ కేర్ సెంటర్‌లో వనమహోత్సవం

యానిమల్ సెంటర్ ప్రాంగణంలో మొక్కలు నాటుతున్న కూకట్‌పల్లి జడ్సీ అపూర్వచౌహాన్

దుండిగల్, జూలై 19:కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్, మహదేవపురంలోని యానిమల్ కేర్ సెంటర్‌ను శుక్రవారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వచౌహాన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన యానిమల్ కేర్‌సెంటర్ అధికారుల పనితీరును పరిశీలించారు. కుక్కల బర్త్ పాపులేషన్ కంట్రోల్ చేసే విధానాన్ని పరిశీలించడంతో పాటు ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులతో సిబ్బంది స్పందించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వనమహోత్సవంలో భాగంగా యానిమల్ సెంటర్ ప్రాంగణంలో మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ సుఖ్‌నందన్ రెడ్డి, వెటర్నరీ అధికారి డా.కే.నాగార్జున, షెల్టర్ మేనేజర్ రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

పేదల భూములు గుంజుకుంటే ఊరుకునేది లేదు

దుండిగల్, జూలై 19:గాజులరామారం పరిధిలో భూకబ్జాదారుల ఆగడాలకు హద్దేలేకుండా పోయిందని, పేద ప్రజల భూములు గుంజుకుంటే ఊరుకునేది లేదని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేశ్ ఆరోపించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి,గాజులరామారంలోని లాల్‌సాహెబ్ గూడకు చెందిన దారా పద్మావతితో కలిసి షాపూర్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వే నంబర్ 344/1,345/1లో దారా పద్మావతి తన సొంత భూమిలోకి వెళ్తుంటే కేఎల్ యూనివర్సిటీ సెక్యూరిటీ సూపర్‌వైజర్, సిబ్బంది అడ్డుపడుతున్నారన్నారు. ఈ విషయమై బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎందుకు ఫిర్యాదు చేశారంటూ తమని చంపేస్తామని బెదిరస్తున్నారని తెలిపారు. వెంటనే కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. లేనిపక్షంలో బాధితులతో కలిసి పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బాధితులు దారం నర్సింగరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, హరినాథ్, కోశాధికారి సదానంద, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలు పరిష్కరించాలి

మాదాపూర్, జూలై 19: ఇజ్జత్‌నగర్‌లో గత నెలరోజుల నుంచి రోడ్లు ఊడ్యూ వారు లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సీపీఐ పార్టీ మండల కార్యదర్శి టి.రామకృష్ణ అన్నారు. మాదాపూర్‌లోని ఇజ్జత్‌నగర్ కాలనీలో ఎటువంటి మౌలిక వసతులు లేకపోవడంతోపాటు కాలనీలో రోడ్లను శుభ్రపరిచే వారు లేకపోవడంతో శుక్రవారం సీపీఐ పార్టీ మండల కార్యదర్శి టి.రామకృష్ణ, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చందుయాదవ్, ఏఐటీయూసీ శేరిలింగంపల్లి అధ్యక్షుడు తమలపాకుల రాములన్నలతోపాటు పలువురు సభ్యులతో కలిసి చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ వంశీకృష్ణకు వనతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పలువురు సీపీఐ, ఏఐటీయూసీ సభ్యులు పాల్గొన్నారు.

కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలి

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలని కళాశాల చైర్మన్ కొరదలా నరేశ్ అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లి అశోక గార్డెన్స్‌లో జరిగిన సంఘమిత్ర డిగ్రీ కళాశాల వార్షికోత్సవానికి ముఖ్యఅతిథులుగా కళాశాల చైర్మన్ నరేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి జీవితం చాలా గొప్పదని, విద్యార్థి దశలో కష్టపడి చదువుకున్నప్పుడే.. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారన్నారు. తల్లిదండ్రులు, చదువు నేర్పిన గురువులను మరిచిపోవోద్దని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. కళాశాల డైరెక్టర్ లావణ్య, ఆర్గనైజేషన్ డీన్ మోనికా, ప్రిన్సిపాల్ వీరామల్లి, వైస్ ప్రిన్సిపాల్ నరేశ్, రాధికారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు. *– కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 19*

ఉత్సాహంగా ఐటీ ఉద్యోగుల వార్షికోత్సవం

అంపిల్ లాజిక్ సంస్థ 15వ వార్షికోత్సవాన్ని గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ హాల్‌లో శనివారం ఉత్సాహంగా నిర్వహించారు. నిత్యం కంప్యూటర్లతో బిజీబిజీగా గడిపే ఉద్యోగులు ఆటపాటలతో సందడి చేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో తమదైన శైలిలో అద్భుత ప్రతిభ కనబరుస్తూ ర్యాంప్‌పై క్యాట్‌వాక్ చేస్తూ అదరగొట్టారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక, క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన ఉద్యోగులకు ఆ సంస్థ సీఈఓ మన్నె వెంకన్న జ్ఞాపికలు అందజేశారు. దాదాపు 200 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. *– శేరిలింగంపల్లి, జూలై 19*

కేపీహెచ్‌బీ కాలనీ హర్ష డీలెక్స్‌మెస్‌లో అగ్ని ప్రమాదం

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 19 : కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లోని హర్ష డీలెక్స్‌మెస్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకున్నది. కేపీహెచ్‌బీ కాలనీ పోలీసులు, స్థానికులు తెలిపిన ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీ కాలనీ-3వ ఫేజ్ లోని ఎంఐజీ 53/1 లో హర్ష డీలెక్స్‌మెస్ కొనసాగుతుంది. శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో వంటశాలలో బాగా కాలిన నూనెలో చిప్స్ తయారు చేస్తుండగా.. ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో వంటశాలలో మిగిలిన ప్రాంతంలో మంటలు అంటుకున్నాయి. దట్టమైన పొగలు హోటల్ గదినంతా వ్యాపించాయి. ఒక్కసారిగా పరిస్థితి మారిపోవడంతో అందులో పని చేస్తున్న వారంతా ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. హోటల్‌లో ఎలాంటి ప్రాణనష్టం జరుగకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. కాగా, హోటల్‌లోని ఫర్నిచర్, కరెంట్ తీగలు, ఇతర సామగ్రి కొద్దిమేరా కాలిపోయాయి.

హోటల్‌ను పరిశీలించిన కార్పొరేటర్

కేపీహెచ్‌బీ కాలనీలోని హర్ష డీలెక్స్ మెస్‌లో మంటలు చెలరేగిన విషయం తెలిసిన వెంటనే... సంఘటనా స్థలానికి కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు చేరుకున్నారు. హోటల్ నిర్వాహకులు, పోలీసులతో మాట్లాడి అగ్ని ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక నేతలు ఉన్నారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

రాయదుర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని విద్యా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని కోరారు. రాయదుర్గంలోని ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ శుక్రవారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో విద్యా కమిటీ సభ్యులు కృష్ణ గౌడ్, నరేందర్, సురేశ్, ప్రభాకర్, సుదర్శన్ పాల్గొన్నారు. *– మియాపూర్, జూలై 19*

డ్రైనేజీ నీరు సెల్లార్లలోకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

వినాయకనగర్‌లో ముంపు సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి, అధికారులు

బాలానగర్, జూలై 19: వరదనీరు, డ్రైనేజీ నీరు సెల్లార్లలోకి రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం జీహెచ్ఎంసీ ఏఈ, జలమండలి అధికారులతో కలిసి వినాయక్‌నగర్‌లో పర్యటించి స్థానికులను సమస్య అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇటీవల కురిసిన వర్షాలకు వినాయక్‌నగర్‌లో వరదనీరు, డ్రైనేజీ నీరు నిండిపోయి పంచవటి అపార్ట్‌మెంట్ సెల్లార్‌లోకి వరదనీరు వచ్చి చేరిందని అధికారులకు సూచించారు. భవిష్యత్‌లో వరదనీరు, డ్రైనేజీ నీరు సెల్లార్‌లోకి రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో రత్నం, సురేందర్‌యాదవ్, సిద్ధి రాములు, మహేశ్, శివ, చంద్రశేఖర్, శ్రీనివాసరావు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

శివనగర్ సమస్యలు పరిష్కరిస్తా

శివనగర్ సమస్యలు పరిష్కరిస్తానని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని శివనగర్‌లో స్థానికుల విజ్ఞప్తి మేరకు ఆయన పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నాలాను ఆనుకొని ఉన్న ఐలా స్థలంలో ఆలయ నిర్మాణం కోసం కొంత స్థలాన్ని ఇప్పించాలని స్థానికులు కోరారు. దీంతో కార్పొరేటర్ ఐలా అధికారులను పిలిపించి కోరగా.. స్పందించిన ఐలా అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు. *– బాలానగర్, జూలై 19*

ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు వినతి

కుత్బుల్లాపూర్ గౌడ సంక్షేమ సంఘం ప్రతినిధులు శుక్రవారం మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఫయాజుద్దీన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలపై వినతిపత్రాన్ని అందించారు. కుత్బుల్లాపూర్‌లో గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కూన రాజ్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో సభ్యులు కల్లుగీత సొసైటీని గత 50 ఏండ్ల నుంచి ఓ కుటుంబం చేతిలోనే ఉందని, శాశ్వత గుర్తింపు మెంబర్లుగా వారిని నియమించుకొని పలువురికి అన్యాయం చేస్తున్నారని అధికారికి వివరించారు. కల్లుగీత సొసైటీ బహిరంగ వేలం వేయకుండా ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నారని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. *– కుత్బుల్లాపూర్, జూలై 19*

మేడ్చల్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధిగా చక్రధర్

మేడ్చల్-మల్కాజిగిరి అర్బన్ జిల్లా భారతీయ జనతాపార్టీ(బీజేపీ)అధికార ప్రతినిధిగా రచ్చ చక్రధర్ నియమితులయ్యారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ కార్పొరేషన్‌కు చెందిన పలువురు నేతలకు ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షుడు డా.ఎస్.మల్లారెడ్డి నియామకపుపత్రాలు అందజేశారు. ఇందులో భాగంగా రచ్చ చక్రధర్‌తోపాటు జిల్లా లీగల్‌సెల్ కన్వీనర్‌గా నాగిశెట్టి శేషారావు, జిల్లా బిల్డర్స్ సెల్ కన్వీనర్‌గా పద్మ ప్రసాద్, లింగ్విస్టిక్ సెల్ కన్వీనర్‌గా సమీర్‌సారబ్‌లను నియమిస్తూ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విఘ్నేష్, జిల్లా కో-కన్వీనర్ యాంజాల పద్మయ్య, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ జేకే.శేఖర్‌యాదవ్, సీనియర్ నాయకులు ఎంఎస్.వాసు, నరహరి, తేజ, సౌరబ్ తదితరులు పాల్గొన్నారు. *– దుండిగల్, జూలై 19*

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

వర్షాకాలం నేపథ్యంలో తాగునీటి, డ్రైనేజీ పైప్‌లైన్ పనులను వేగవంతం చేయాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. శుక్రవారం కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్ఆర్ఎస్ఏ కాలనీలో తాగునీటి పైప్‌లైన్, కేపీహెచ్‌బీ కాలనీ 5వ ఫేజ్, ఎన్ఆర్ఎస్ఏ కాలనీలలో జీహెచ్ఎంసీ